క్లుప్తంగా

నోట్‌బుక్స్ అందజేత



నోట్ పుస్తకాలతో విద్యార్థులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని శివనగర్ మండల పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నోట్ పుస్తకాలు ఉచితంగా అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోతిలాల్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, శ్రీపతి కాశీరాం, పొ న్నం నవీన్, గుండెల్లి గోవర్ధన్, సిరిగిరి మల్లేశం, దుబాల సతీశ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు శంకర్ గౌడ్, శ్రీనివాస రెడ్డి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ విచారణ



విచారణ జరుపుతున్న డీఎస్పీ నాగేంద్రచారి

కోనరావుపేట: మండలంలోని నిజామాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ నాగేంద్రచారి శనివారం విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన అంగూరి దేవయ్యను కోనరావుపేటకు చెందిన వ్యక్తులు భూమి విషయంలో కులంపేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సై ఆంజనేయులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. భూమి, కేసు విషయంలో సిబ్బందికి తగు సూచనలు చేశారు.

డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ అందిస్తున్న యూనివర్సిటీ చైర్మన్ బాబు విజయ్, తదితరులు

వేములవాడ: బెంగళూరుకు చెందిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ నిర్వహించిన అవార్డుల్లో వేములవాడ చెందిన లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ (ప్లాస్టిక్ అవేర్నెస్) రాపెల్లి శ్రీధర్‌కు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శనివారం సంస్థ చైర్మన్ బాబు విజయ్, ఫౌండర్ మనోజ్ కరణ్ చేతులమీదుగా ఆయన అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

వైద్యశిబిరం ప్రారంభం

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం ప్రారంభించారు. ప్రజలు గ్యాస్ట్రిక్ క్యాన్సర్, పేగు సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని, ఇలాంటి వైద్యశిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆస్పత్రి యాజమాన్యం, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ తెలిపారు. తెలుగు 1, కంప్యూటర్ సైన్స్1 ఖాళీలు ఉన్నాయన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు పీజీలో 50 శాతం మార్కులు ఉండాలని, జూలై 3న దరఖాస్తులను కళాశాలలో అందించాలన్నారు. జూలై 4న ఇంటర్వ్యూ జరుగుతుందన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి తెలిపారు. కంప్యూటర్ సైన్స్–2, కామర్స్–1, హిస్టరీ–1 సబ్జెక్టుల్లో పీజీ 55 శాతం ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూలై 3న సాయంత్రం 4 గంటల్లోపు కళాశాలలో దరఖాస్తులను అందించాలన్నారు. జూలై 4న సిరిసిల్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపిక నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఉద్యోగులకు సన్మానం

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపోలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లక్ష్యం అనే కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉ ద్యోగులను డిపో మేనేజర్ మురళీకృష్ణ శనివారం ఘనంగా సన్మానించి మెమోంటోలు అందించారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన ఉద్యోగుల పిల్లలను, ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 967 మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించినట్లు తెలిపారు. అనంతరం కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది సత్యనారాయణ, శ్రీరామ్ చందర్ తదితరులు ఉన్నారు.

- ట్రెండీగా రెయిన్ సూట్స్
- అన్నివర్గాలవారిని ఆకర్షించడంతో పెరిగిన క్రేజీ
- అలంకారప్రియులు మెచ్చే సూట్లు
- బ్రాండెడ్..అన్‌బ్రాండ్‌లలో లభ్యం





వానకు కోటేద్దాం



సిరిసిల్లటౌన్: వర్షాకాలం ప్రారంభమైంది. పనినిమిత్తం ఇల్లు వదిలి బయటకు వెళితే ఏ క్షణంలోనైనా వర్షంలో తడుస్తామో తెలియదు. ఈ క్రమంలో వర్షాకాలంలో బయటకు వెళ్లాలంటే తడుస్తామనే బాధ అందరికీ ఉంటుంది. అలంకార ప్రియులకైతే మరీనూ.. అలాంటి వారికి వర్షంలో బయటకు వెళ్లేందుకు అదిరె గెటప్‌ను మాన్‌సూట్‌లు కలిగిస్తున్నాయి. వర్షంలో వెచ్చగా చూసేవారు మెచ్చేలా ఉంటున్న మాన్ సూట్‌లపై సండే స్పెషల్ కథనం..

అన్నివర్గాల వారు వినియోగం

వానాకాలం కావడంతో అన్నివర్గాల వారు వినియోగంతో రెయిన్ సూట్లకు క్రేజ్ వచ్చింది. స్కూళ్లకు వెళ్లే చిన్నారులు, కార్యాలయాలకు వెళ్లే వారు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ తప్పనిసరిగా వర్షంలో బయటకు వెళ్తారు. ఇందులో చాలామందికి గొడుగులు వినియోగించడం కొంతకష్టమే. వాహనచోదకులకైతే మరీ కష్టం. అందుకే ఈజీగా ఉండే రెయిన్‌సూట్లను కోరుకుంటున్నారు. వీటితో వర్షంలో తడవకుండా రక్షణనిస్తాయి. పైగా వేసుకున్నవారికి వెచ్చగా చూసేవారికి మెచ్చేలా ఉంటాయి. నిత్యం మంచిగెటప్‌లో తయారయ్యే అలంకారప్రియులు సైతం వీటినే కోరుకుంటున్నారు. అన్నివర్గాల వారిని ఆకర్షిస్తుండటంతో మాన్‌సూన్ సూట్లకు క్రేజ్ పెరిగింది.

రూ. వెయ్యినుంచి పదివేల వరకు..

వర్షాకాలంలో ప్రజల్లో రెయిన్‌సూట్లకు ఉన్న క్రేజ్‌తో అనుకూలమైన రేట్లలో విక్రయాలు సాగుతున్నాయి. రెయిన్‌ప్యాంట్, షర్ట్స్, జాకెట్, లాంగ్‌జాకెట్, టూ ఇన్ వన్ జాకెట్, లెదర్ జాకెట్, రెగ్జిన్‌బ్యాక్ గ్రౌండ్‌తో సూట్లు తయారవుతున్నాయి. వీటిని వ్యాపారులు హైదరాబాద్, ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు నుంచి తెప్పిస్తున్నారు. బ్రాండెడ్‌లో రూ. వెయ్యినుంచి రూ.పదివేల వరకు, అన్‌బ్రాండెడ్‌లో రూ. 250 నుంచి రూ.వెయ్యిలోపు ధరలున్నాయి.

క్రేజీగా..స్టైలిష్‌గా..

చూడటానికి క్రేజీగా..ధరిస్తే..స్టైలిష్‌గా కనిపించే రెయిన్‌సూట్లు మార్కెట్‌లో విభిన్న మోడల్స్‌లో ఉన్నాయి. రంగురంగుల డిజైన్లతో ఆకట్టుకుంటున్నాయి. సిరిసిల్లలోని షోరూంలు, రోడ్లవెంట వివిధ రకాల రెయిన్‌సూట్లు విక్రయిస్తున్నారు. రీబాక్, లీ, ఫ్లయింగ్‌మిషన్, కాపస్‌టోన్, వుడ్‌ల్యాండ్, నైక్, ఆడ్‌లైఫ్, జరా వంటి బ్రాండెడ్ కంపెనీలతో సహా అన్‌బ్రాండెడ్‌లో కూడా ఎన్నో రకాలున్నాయి. జిల్లా కేంద్రంలోని పెద్దబజార్, గాంధీచౌక్, మున్సిపల్‌రోడ్డు, పాతబస్టాండ్, వెంకంపేట, కొత్తబస్టాండ్, మార్కెట్, వెంకంపేట, బీవైనగర్ ప్రాంతాల్లో షాపుల్లో సూట్లను విక్రయిస్తున్నారు.

యూత్ ఇష్టపడుతున్నారు



స్టైలిష్‌గా ఉండే బ్రాండెడ్ మాన్‌సూట్స్‌ను యూత్ ఇష్టపడుతున్నారు. కస్టమర్లు మెచ్చే మోడల్స్‌లో మాన్‌సూట్స్ తెప్పించాం. నేటి ట్రెండ్‌కు తగ్గట్లుగా అన్ని బ్రాండెడ్‌లో సూట్లను తెప్పించాం. హైదరాబాద్ వంటి నగరాల ధరల్లోనే స్థానికంగా అందిస్తున్నాం. ఎక్కువగా ఇండి విజ్యువల్‌గా ఉండే రెయిన్‌కోట్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

– రాజూరి వంశీ, వ్యాపారి, సిరిసిల్ల

వర్షాకాలంలో తప్పనిసరి



వానాకాలంలో వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారందరూ రెయిన్ కోట్ వేసుకోవాల్సిందే. వాహనాలపై వెళ్లడానికి గొడుగుకంటే మాన్‌సూట్స్ సౌకర్యవంతంగా ఉంటాయి. బ్రాండెడ్ సూట్స్ చూడటానికి అందంగా..పదికాలాలు మన్నికగా ఉంటాయి. సిరిసిల్లలో ఎన్నో రకాల మోడల్స్‌లో మాన్‌సూట్స్ లభిస్తున్నాయి.

– వద్నాల శేఖర్‌బాబు, సిరిసిల్ల

సౌకర్యంగా ఉంది



వర్షంలో బయటకు వెళితే రెయిన్ కోట్‌తో శరీరానికి రక్షణ ఉంటుంది. స్టైలిష్‌గా ఉండి వర్షం, చలినుంచి కాపాడటం వీటి ప్రత్యేకత. గాలి, వర్షం ధాటికి శరీరం వెచ్చగా ఉంటుంది. ఆన్‌లైన్‌లోనూ రకరకాల్లో మాన్‌సూట్స్ విక్రయిస్తున్నారు.

– ఎల్లంకి ప్రశాంత్, సిరిసిల్ల

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి



పార్టీలో చేరుతున్న మహిళలు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన 30 మంది మహిళలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మహిళలు పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఏలూరి రాజయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాహెబ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, కొండపురం బాల్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• 7న ఆవిర్భావ వేడుకలు

ఎల్లారెడ్డిపేట: ఎమ్మార్పీఎస్ ఏర్పాటైన నుంచి గత 30 ఏళ్లుగా వర్గీకరణ ఉద్యమం కొనసాగుతోందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేటలో శనివారం మాట్లాడుతూ..జూలై 7న ఆవిర్భావ దండోరా ఆత్మగౌరవ జెండా పండుగను జయప్రదం చేయాలని కోరారు.

• ఘననివాళి

సిరిసిల్లటౌన్: జిల్లాలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అర్బన్‌బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, నాయకులు గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి తదితరులున్నారు.

• జిరసం వేములవాడ శాఖ కన్వీనర్‌గా నర్సన్

సిరిసిల్లకల్చరల్: జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో వేములవాడ మండలశాఖకు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కన్వీనర్‌గా కవి జి.నర్సన్, కో కన్వీనర్‌గా మారుపాక కృష్ణను నియమిస్తూ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు ఎలగొండ రవి నియామకపత్రం అందించారు. సంఘం ప్రతినిధులు బూర దేవానందం, కిరణ్‌కుమార్, సబ్బని లక్ష్మీ నారాయణ, అంకారపు రవి, బాలరాజు, వంశీకృష్ణ, దూడం గణేశ్ , అమరేందర్ రెడ్డి, లోకిలి మానిక, గూడూరి దశరథం, తదితరులు పాల్గొన్నారు.

• ప్రభుత్వ కళాశాలలో చేరండి

ఎల్లారెడ్డిపేట: పదో తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని అధ్యాపకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు మండలకేంద్రంలో ఇంటింటా తిరుగుతూ కళాశాలలో కల్పిస్తున్న వసతులపై వివరించారు. అధ్యాపకులు వాసరవేని పర్శరాములు, చంద్రమౌళి, భూమక్క, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

• ఇల్లంతకుంట ఎస్సై బదిలీ

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట ఎస్సై లింగంపల్లి రాజు గౌడ్ బదిలీ అయినట్లు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. రాజు గౌడ్‌ను సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్‌కు పోస్టింగ్ ఇచ్చారు. కాగా రాజు గౌడ్ శనివారం రిలీవ్ అయ్యారు.

• ఆలయంలో చోరీ

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ ద్వారానికి వేసిన తాళాలు పగులగొట్టేందుకు యత్నించి గంటను ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు విశ్వబ్రాహ్మణ సమష్టి సంఘం నాయకులు తెలిపారు.

• 'విజ్ఞాన్' లో నో బ్యాగ్ డే..

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో నో బ్యాగ్ డే ఆకృతిలో ప్రదర్శన నిర్వహించారు. కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ..విద్యార్థులకు కొంత ఉపశమనం కలిగేందుకు ప్రతినెలా చివరి శనివారం నో బ్యాగ్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ శరత్‌కుమార్, డైరెక్టర్లు నయిమా, అఫ్షన్, పీఈటీలు భరత్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

• పల్లె దవాఖానను వినియోగంలోకి తీసుకురావాలి

కోనరావుపేట: మండలకేంద్రంలో నూతనంగా ప్రారంభించిన పల్లె దవాఖానను వినియోగంలోకి తేవాలని గ్రామానికి చెందిన చిట్నేని శివతేజరావు, తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గ్రామంలో నిర్మించిన దవాఖానా వృథాగా ఉంటుందని, అధికారులు స్పందించి వెంటనే వినియోగంలోకి తేవాలని కోరారు.

• గంజాయి విక్రేత రిమాండ్

రుద్రంగి: మండలకేంద్రం శివారులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఇల్లంతకుంటకు చెందిన దమ్మని నవీన్‌ను పట్టుకొని, అతని నుంచి 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు కేసు విచారణ అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

• బాధ్యతలు స్వీకరణ

ముస్తాబాద్: ముస్తాబాద్ సింగిల్‌విండో సీఈవోగా ముద్దం భార్గవ్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సీఈవో బాలయ్య ఉద్యోగ విరమణ పొందారు. సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భార్గవ్‌రెడ్డికి పదోన్నతి కల్పించారు. ఆయనను చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ చైర్మన్లు చక్రధర్‌రెడ్డి, రాజిరెడ్డి, డైరెక్టర్లు అభినందించారు.

'డీఎస్ సేవలు మరువలేనివి'

సిరిసిల్లటౌన్: మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి సంతాపం తెలిపారు. పార్టీకి ఆయనచేసిన సేవలు మరువలేనివన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ప్రసాద్ తదితరులు డీఎస్ మృతిపై సంతాపం ప్రకటించారు.

ఎమ్మెల్యే సత్యంకు పరామర్శ



ఎల్లారెడ్డిపేట: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మృతిచెందగా శనివారం డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హైదరాబాద్‌లోని ఆయనను పరామర్శించారు. రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

స్పెషల్ డ్రైవ్‌లో 217 కేసులు

ముస్తాబాద్: మండలంలో వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్‌లో 217 కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందులో మైనర్ డ్రైవింగ్ కేసులు 30 మంది, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన నలుగురిపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యంతాగిన 13 మందిపై, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన ఆరుగురిపై, మద్యంతాగి వాహనాలు నడిపిన 23 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. నెంబర్ ప్లేట్‌లేకుండా వాహనాలు నడిపిన 138 మందిపై, ముగ్గురికంటే ఎక్కువ మందితో వాహనాలు నడిపిన ఒకరిపై కేసునమోదు చేశామన్నారు. ఇద్దరి వాహనాలకు బ్లాక్ ఫిలిం తొలగించినట్లు పేర్కొన్నారు.

సింగిల్‌విండోలో ప్రత్యేక మహా జనసభలు



మాట్లాడుతున్న సిరిసిల్ల చైర్మన్ బండి దేవదాస్

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల సింగిల్‌విండోతో పాటు సిరిసిల్ల సింగిల్‌విండోలో శనివారం ఆయా సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్ అధ్యక్షతన ప్రత్యేక మహా జనసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్లు రైతుభరోసా పథకం గురించి రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, మండల వ్యవసాయాధికారి సందీప్, జిల్లా ఆడిట్ అధికారులు అరుణ, జ్యోతి, వినోద్ కుమార్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్లు బొంగరం శ్రీనివాస్ రెడ్డి, ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, డైరెక్టర్లు అనిల్‌రెడ్డి, రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సేవలు మరవలేనివి



బాలయ్య దంపతులను సన్మానిస్తున్న రవీందర్‌రావు, రాజేందర్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి



బోయినపల్లి: ఎంపీవో గంగాతిలక్ దంపతులను సన్మానిస్తున్న జెడ్పీ సీఈఓ, తదితరులు

- కేడీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు

ముస్తాబాద్: సహకార సంఘాల అభివృద్ధిలో ఉద్యోగులు, సిబ్బంది సేవలు మరవలేనివని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. ముస్తాబాద్ సింగిల్‌విండో సీఈవో అనమేని బాలయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ బాలయ్య రైతులకు ఎన్నో సేవలందించారన్నారు. అనంతరం సీఈవో బా లయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్లు కనమేని చక్రధర్‌రెడ్డి, మట్ట రాజిరెడ్డి, ముస్తాబాద్, గంభీరావుపేట మేనేజర్లు శ్రావణ్‌రావు, వైస్ చైర్మన్ రవి, ముద్దం శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

ఉత్తమ సేవలతోనే ప్రజల్లో ఉద్యోగులు, అధికారులకు గుర్తింపు లభిస్తుందని జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి బంగారు తారాబాయి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. తారాబాయి ప్రేమ్‌కుమార్ దంపతులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. వైద్యాధికారి గీతాంజలి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రభుత్వ ఉద్యోగుల సేవలు మరువలేనివని జెడ్పీ సీఈవో ఉమారాణి పేర్కొన్నారు. మండలంలోని విలాసాగర్‌లో శనివారం ఎంపీవో గంగాతిలక్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి డీపీఓ వీరబుచ్చయ్యతో కలిసి హాజరయ్యారు. సీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో అంకిత భావంతో మెలగాలన్నారు. అనంతరం ఎంపీవో గంగాతిలక్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో గీత, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవోలు బీమా జయశీల, నల్లా రాజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: వేములవాడ కోర్టులో పనిచేస్తున్న ఉద్యోగి ఆరిఫ్ శనివారం ఉద్యోగ విరమణ పొందగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి రజనికాంత్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కోర్టు హాల్‌లో ఘనంగా సన్మానించారు. కోర్టు సూపరింటెండెంట్ అంజయ్య, శ్రీనివాస్, బెంచ్ క్లర్క్ శ్రవణ్, మనోహర్ రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, న్యాయవాదులు నక్క దివాకర్, నాగుల సంపత్, సుజీవన్, బొజ్జ నరేశ్, అశోక్, పద్మ, కోర్టు అటెండర్ సుంకి సత్యనారాయణ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వుట్కూరి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. మండల అభివృద్ధికి ఎంపీపీ వెంకట రమణా రెడ్డి ఎంతో కృషిచేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.కోట్లు వడ్డీలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందని ఆరోపించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంపీపీ, ఎంపీటీసీలు, ఎంపీడీవో, తహసీల్దార్‌లను శాలువాతో సన్మానించారు. ఎంపీపీ వుట్కూరి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి సహకరించిన ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పుష్పలత, నాగయ్య, గొట్టపర్తి పరశురాం, బర్ల తిరుపతి, కథ సుమలత మల్లేశం, నాయిని స్రవంతి రమేశ్, కిషోర్ గౌడ్, ఇల్లంతకుంట సింగిల్ విండో చైర్మన్ రోడ్ల తిరుపతి రెడ్డి, గాలిపెల్లి సింగిల్విండో చైర్మన్ అన్నాడి అనంత రెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస మూర్తి, తహసీల్దార్ జావిద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.10 లక్షల నిధులతో వల్లంపట్లలో సీసీరోడ్డు, రూ.5 లక్షలతో గౌడ సంఘం భవనం, పాండలాపురంలో గ్రామపంచాయతీ భవనం, ఇంతకుంట మండల కేంద్రంలో రూ.65 లక్షల నిధులతో మండల పరిషత్ సమావేశ మందిరం, రెడ్డి సంఘ భవనం, రూ.38.50 లక్షల నిధులతో మండల కేంద్రంలో నిర్మించిన డ్రైనేజీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వుట్కూరి వెంకట రమణా రెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలు సోదరభావంతో మెలగాలి



వీర్నపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

తంగళ్లపల్లి: మండలంలోని గోపాలరావుపల్లెలో శనివారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని అధికారులు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి జోగం రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మధు, ఎంపీటీసీ ములిగె దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, కాంగ్రెస్ నాయకుడు వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అడవిపదిరలో పౌరహక్కుల దినోత్సవాన్ని కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ..గ్రామాల్లో కులవివక్ష, అంటరానితనాన్ని రూపుమాపాలన్నారు. మహిళాసంఘాల సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. జీపీ సిబ్బందిపాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లిలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనం, వెట్టిచాకిరీ వ్యవస్థ గురించి వివరించారు. ఆలయాల్లోకి దళితుల ప్రవేశాన్ని నిషేధించడం లాంటివి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, ఆర్ఐ రజిని, కార్యదర్శి అజీజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో, బస్టాండ్‌లో కళాకారులు శనివారం ఆటపాటలతో ప్రయాణికులకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సుల్లో ప్రయాణించే సమయంలో ప్రయాణికులు సెల్‌ఫోన్, బ్యాగులు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి బస్సుల్లో మహిళలు ఎక్కువగా ప్రయాణిస్తున్నారన్నారు. డిపో మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది శ్రీరామ్, సత్యనారయణ, శ్రీనివాస్, కళాకారులు తదితరులు ఉన్నారు.

వృద్ధాశ్రమానికి తరలింపు

సిరిసిల్లటౌన్: పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన జిందం శ్రీనివాస్ నేత కార్మికుడు. భార్యకు మతిస్థిమితం లేకపోవడంతో అచేతన స్థితిలో ఉంటున్నాడు. ఇరుగు పొరుగువారు ఆహారం అందిస్తుండగా దైన్యస్థితిలో జీవిస్తున్నారు. విషయాన్ని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ డీడబ్ల్యూవో లక్ష్మీరాజంకు తెలపగా స్పందించి నేత కార్మికుడిని తంగళ్లపల్లిలోని వృద్ధాశ్రమానికి తరలించారు. సమితి ప్రతినిధులు కుసుమ గణేశ్, చీకోటి అనిల్‌కుమార్, తదితరులున్నారు.

జూలై 3న సర్వసభ్య సమావేశం

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల సర్వసభ్య సమావేశం జూలై 3న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 4న పదవీకాలం ముగియడంతో చివరి సమావేశం నిర్వహించనున్నామని, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.